**DAY & DATE: FRIDAY, NOVEMBER 14th, 2025**

**Matter: Distribution of Scholarships to Students of BNMIT**

**As appeared in the Newspapers:**

**ANDHRA JYOTHI**

ABN ఆంధ్రజ్యోతి

# బీఎన్ఎంఐటీ కోటి ప్రోత్సాహకాలు




విద్యార్థులతో అతిథులు తదితరులు

బెంగళూరు, నవంబరు 14(ఆంధ్రజ్యోతి): బీఎన్ఎంఐటీ కళాశాల 464 మంది విద్యార్థులకు ప్రోత్సాహకంగా కోటి రూపాయలు పంపిణీ చేసింది. కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎన్ఎక్స్‌పీ సెమి కండక్టర్ డైరెక్టర్ మల్లికార్జున బండె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రస్తుత విద్యార్థులు ఆధునిక సమాజంలో ఉన్నారని అన్ని సౌలభ్యాలు మీ చెంతకే వస్తున్నాయన్నారు. మేం చదివే కాలంలో విద్యార్థులకు ప్రోత్సాహకాలు లేవని, మంచి విద్యాసంస్థలను ఎంపిక చేసుకునే పరిస్థితి లేదన్నారు. ప్రస్తుతం కేవలం ఒక మొబైల్‌తో ప్రాధాన్యత, అప్‌డేట్ వంటివి తెలుసుకునేందుకు వీలుందన్నారు. చదువుకుని ప్రయోజకులై సమాజం కోసం మీ వంతు భాగస్వామ్యం అందించాలని పిలుపునిచ్చారు. ఇంపాక్ట్ యునైటెడ్ వే కంపెనీ డైరెక్టర్ అనంతనారాయణ్, బీఎన్ఎంఐటీ విద్యాసంస్థల చైర్మన్ నారాయణరావ్ ఆర్ మానె, ప్రిన్సిపాల్ కులకర్ణి, కళాశాల డిప్యూటీ డైరెక్టర్ కృష్ణమూర్తి, డైరెక్టర్ రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.